**Singers:** Ghantasala, P Suseela **Music Director:** Ghantasala

---

రాగాలు మేళవింప ఆహా హృదయాలు పరవశింప ఓహో ఆడేము మధుర సీమ తనిసేము అమరప్రేమ ||2||

మురిపించు మల్లె సరమౌచు నీదు ఉరమందు విరిసిపోయెనా... ||2||

విరితేనెలాను మధుపమ్ము వోలె నే మేను మరచి పోయేనా || రాగాలు మేళవింప ||

ఆనంద మొలక నా డెందమందు నిను దాచుకొందునో బాలా ||2||

నాకన్నుదోయి నీరూపె నిలిపి పూజించుకొందు బావా || రాగాలు మేళవింప ||

రాగాలు మేళవింప హృదయాలు పరవశింప... ఆహా...ఆహా..హా...

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy